దేవుని కారుణ్యం భూమికి పంపబడింది. **"... ఆయన సృష్టితాలు ఒకరి పట్ల మరొకరు దయ కలిగి ఉంటాయి. ఆడగుర్రం తన పిల్ల పడిపోకుండా ఉండడానికి అడ్డుగా ఉన్న తన గిట్టను పైకి లేపుతుంది."** కరుణామయుడైన దేవుడు తన సృష్టిలోని సమస్తం పట్ల శ్రద్ధ చూపుతాడు. సముద్రగర్భాల్లో ఉన్న చేపలు మొదలు, భూమిపై ఉన్న కీటకాలు, ఆకాశంలోని పక్షుల వరకు అన్నింటినీ పోషిస్తుంది **ఆయనే**.

## మనపై అల్లాహ్ కారుణ్యాన్ని పెంచుకోవడం ఎలా?

"నిస్సందేహంగా అల్లాహ్ కారుణ్యం మంచిని చేసేవారికి దగ్గరగా ఉంటుంది." (దివ్యఖుర్‌ఆన్ 7:56)

దేవుడు తన కారుణ్యం వల్ల ఎవరైతే క్రింది ఖుర్‌ఆన్ వాక్యంలో మాదిరిగా సరయిన పద్ధతిలో నడుచుకుంటారో వారిని క్షమిస్తానని, కరుణిస్తానని అంటున్నాడు.

**"ఎవడు పశ్చాత్తాపపడతాడో, మరియు విశ్వసించి మంచిపనులు చేస్తాడో, ఆ తరువాత న క్రమంగా నడుచుకుంటాడో, అతనిని నేను అమితంగా మన్నిస్తాను."** (దివ్యఖుర్‌ఆన్ 20:82) చివరి ప్రవక్త ముహమ్మద్ (ఆయనపై శాంతి కురియుగాక)ను విశ్వసించడం, ఆయన పట్ల విధేయత చూపడం సరయిన విశ్వాసంలో భాగం.

క్లుప్తంగా చెప్పాలంటే, దేవుని అనుగ్రహాలను గుర్తించినవాళ్ళు, వాటిని దైవాభీష్టం ప్రకారం ఉపయోగించినవాళ్ళు, దేవుడిచ్చిన సంపదను దానధర్మాల్లో, అవసరార్థులను ఆదుకోవడంలో ఉపయోగించిన వాళ్ళు, అనాధలపట్ల ఆదరణ చూపినవాళ్ళు, తమ వాగ్దాటిని మంచి మాట్లాడడానికి వాడుకున్నవాళ్ళు, దేవుడు ఆదేశించిన ఇతర మంచిపనులు చేసినవాళ్ళు అల్లాహ్ కారుణ్యాన్ని అమితంగా పొందుతారు.

ప్రవక్త ముహమ్మద్ (ఆయనపై శాంతి కురియుగాక) ఇలా అన్నారు : **"ప్రజలపై దయచూపించిన వారిపై అల్లాహ్ దయచూపిస్తాడు. భూమిపై ఉన్నవారిపై దయచూపండి. ఆకాశాల్లో ఉన్నవాడు మీపై దయ చూపిస్తాడు."**

దేవుని కారుణ్యం పొందే కొన్ని మార్గాలు :

- దేవునికి, దైవప్రవక్తకు విధేయత చూపండి. మీరు కరుణించ బడవచ్చు (దివ్యఖుర్‌ఆన్ 3:132)
- దివ్యఖుర్‌ఆన్‌లో ఉన్నకారుణ్యం, న్యాయాలకు సంబంధించిన బోధనలను అనుసరించడం ... "ఇది శుభాలుకలగ్రంథం. కావున మీరు దీనిని అనుసరించండి. భయభక్తుల వైఖరిని అవలంబించండి. మీరు కరుణించబడడం సాధ్యం కావచ్చు." (దివ్యఖుర్‌ఆన్ 6:155)
- నమాజును స్థాపించండి. జకాత్ ఇవ్వండి, దైవ ప్రవక్తకు విధేయులుగా ఉండండి. అప్పుడు మీరు కరుణింపబడతారని ఆశించవచ్చు. (దివ్యఖుర్‌ఆన్ 24:56)
- దేవుని కారుణ్యం కోసం నిజాయితీగా వేడుకోవాలి. "ప్రభూ! నీవు మాకు సరియైన మార్గాన్ని చూపావు. ఇక మా మనస్సులను వక్రమార్గం వైపునకు మళ్ళించకు. నీ కారుణ్య నిధి నుండి మాకు కారుణ్యాన్ని ప్రసాదించు. నిజమైన దాతవు నీవే" (దివ్యఖుర్‌ఆన్ 3:8)

## కారుణ్యం & బాధ్యతాభావం

దేవుడు కరుణామయుడు మాత్రమే కాదు న్యాయశీలుడు కూడాను

**"నిశ్చయంగా దైవభీతి పరాయణుల కోసం వారి ప్రభువు వద్ద భోగభాగ్యాలతో నిండిన స్వర్గవనాలున్నాయి. మేము విధేయులస్థితిని అపరాధులస్థితి మాదిరిగా చేస్తామా? ఏమయింది మీకు? ఇలాంటి నిర్ణయాలు చేస్తారు."** (దివ్యఖుర్‌ఆన్ 68:34-36)

అల్లాహ్ అనంత కరుణామయుడు. అయితే ఆయన చాలా వడిగా లెక్కతీసుకోగలడు కూడాను. ఎవరూ ఆయనను మోసగించే ప్రయత్నం చేయరాదు. ఆయన కారుణ్యాన్ని అలుసుగా తీసుకుని చేసిన పాపాలే మళ్ళీ మళ్ళీ నిజాయితీతో కూడిన పశ్చాత్తాపం లేకుండా చేస్తూ పోరాదు.

**"చావుగడియ సమీపించేవరకు ఎడతెగకుండా అకృత్యాలు చేస్తూవుండి, "ఇప్పుడు నేను పశ్చాత్తాపపడుతున్నాను" అని అనేవారి పశ్చాత్తాపం ఎంతమాత్రం స్వీకరించబడదు."** (దివ్యఖుర్‌ఆన్ 4:18)

మంచిపనులకు బహుమానం లభిస్తుందన్న ఆశ, ఏమైనా పాపాలు చేస్తామేమో అన్న భయం ముస్లిములు కలిగి ఉండాలని చెప్పడం జరిగింది. ఒకవేళ పాపాలేమైనా జరిగితే నిజాయితీగా పశ్చాత్తాపపడాలి. క్షమాభిక్ష లభిస్తుందని ఆశించాలి. సృష్టికర్త చెప్పిన మాటలపట్ల సంతృప్తి ఉండాలి. వాటిని మనస్ఫూర్తిగా నమ్మాలి. **"... మానవులపట్ల అల్లాహ్ ఎంతో వాత్సల్యం కలవాడు. ఎంతో కరుణగలవాడు."** (దివ్యఖుర్‌ఆన్ 22:65)

సంప్రదించండి
ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్
040 - 6832 7832 - Hyderabad

# దైవ కారుణ్యం



మౌలిక విషయాలు
తెలుసుకుందాం

040 - 6832 7832
Toll Free 1800 572 3000
www.discovertruepath.com
You Tube : DiscoverTruePath

“మీ ప్రభువు కారుణ్యపరిధి సువిశాలమైనది” (దివ్యఖుర్ఆన్ 6:147)

విశ్వప్రభువు తన సృష్టి పట్ల అనంతమైన ప్రేమ, కరుణ కలిగి ఉన్నాడు. ఈప్రపంచంలోను, ఆతర్వాత ఆయన ప్రసాదించే అనుగ్రహాలు, మేళ్ళు అన్నీ దేవుని కారుణ్యానికి నిదర్శనాలు. నిజానికి దేవుడు మన తల్లి కంటే కూడా ఎక్కువగా కరుణించేవాడు. ఈ విషయాన్ని స్వయంగా దేవుడే తెలియజేశాడు. దేవుని కొన్ని గుణనామాలు పరిశీలిస్తే ఈ వాస్తవం మరింత స్పష్టంగా తెలుస్తుంది.

- పశ్చాత్తాపాన్ని స్వీకరించేవాడు
- వాత్సల్యం కలవాడు
- ప్రేమమూర్తి
- సహనం వహించేవాడు
- అపార కృపాశీలుడు
- అనంత కరుణామయుడు
- మేలు కలిగించేవాడు
- దయామయుడు
- ప్రసాదించేవాడు

ఈ పేర్లను పరిశీలిస్తే కారుణ్యం, మేలు, దయ అనేవి దేవుని గుణగణాల్లో ముఖ్యంగా కనబడతాయి. ఆయన కారుణ్యం అవధులు లేనిదని తెలుస్తుంది. ఆయన తన సృష్టికంతటికీ ఈ కారుణ్యాన్ని ప్రసాదించాడు. తన సృష్టిని ఉద్దేశించి మాట్లాడుతూ, “ఓ ఆదమ్ సంతానమా! మీరు భూమి అంతటి పెద్ద పాపాలను మోసుకుని నా ముందుకు వచ్చినప్పుడు, నాకు భాగస్వాములను ఎవ్వరినీ కల్పించకుండా ఉన్నట్లయితే నేను మీకు భూమి అంత కారుణ్యం ప్రసాదిస్తాను.” అన్నాడు.

## అల్లాహ్ కారుణ్యం, అనుగ్రహాలకు ఉదాహరణలు

జీవితాంతం ప్రజలు దేవుని కారుణ్యాన్ని పొందుతూనే ఉంటారు. ఆరోగ్యం, కనుచూపు, వినికిడి శక్తి, పోషణ, స్వచ్ఛమైన గాలి, సంతానం, సంపద ఇంకా లెక్కలేనన్ని అనుగ్రహాలు. కొందరు దేవుడు ప్రసాదించిన బుద్ధిజ్ఞానాలను ఉపయోగించి ఈ అనుగ్రహాలను గుర్తించి తన జీవితలక్ష్యం తెలుసుకుంటారు. దేవునికి విధేయులైన దాసులుగా మారిపోతారు. ఇంకొందరు దేవుని అనుగ్రహాలను, కారుణ్యాన్ని గుర్తించరు. దేవుడు తమను పోషిస్తున్నప్పటికీ దేవుని పట్ల అవిధేయత చూపిస్తారు. వారు దేవుని నిరాకరించినప్పటికీ వారికి చలన శక్తి, అనుభవించే స్వేచ్ఛ, ఆలోచన, ఆచరణల స్వేచ్ఛ ఇవ్వబడింది. అల్లాహ్ కారుణ్యమే లేనట్లయితే వారి ఉనికియే ఉండేది కాదు. ప్రతి ఒక్కరికి తమకు లభించిన అనుగ్రహాలను గుర్తించే లేదా నిరాకరించే స్వేచ్ఛ ఉంది. దేవుడు ప్రసాదించిన అనుగ్రహాలను దైవాభీష్టం మేరకు ఉపయోగిస్తూ కేవలం దేవుని మాత్రమే ఆరాధించడం లేదా అందుకు విరుద్ధంగా వ్యవహరించడానికి స్వేచ్ఛ ఉంది. క్రింద మేము దేవుని కొన్ని అనుగ్రహాలను ఇస్తున్నాం, ఎందుకంటే, .....

"...మీ ప్రభువు అనుగ్రహాలను వేటిని మీరు కాదంటారు?" (దివ్య ఖుర్ఆన్ 55:13)

“..మీరు దేవుని అనుగ్రహాలను లెక్కించడానికి ప్రయత్నిస్తే మీరు లెక్కించలేరు. నిస్సందేహంగా అల్లాహ్ క్షమించేవాడు, కరుణించే వాడూను” (దివ్యఖుర్ఆన్ 16 : 18)

## దైవిక అవతరణలు, ప్రవక్తల ద్వారా మార్గదర్శనం

సృష్టి ఆరంభం నుంచి మనిషిని జీవిత పోరాటంలో ఒంటరిగా వదిలే యడం జరగలేదు. దేవుని కారుణ్యం వల్ల ప్రవక్తల మాధ్యమంగా మనిషికి దైవమార్గదర్శనం లభిస్తూ వస్తోంది. ప్రవక్తలు ఈ హితబోధలను ప్రజలకు బోధించి వారికి మార్గం చూపి కాపాడేవారు. దేవుడు అవతరింపజేసిన వాటిలో సంపూర్ణమైనది, కారుణ్య భరితమైనది దివ్యఖుర్ఆన్. ప్రవక్తల్లో చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ (ఆయనపై శాంతి కురియుగాక)

**“ప్రవక్తా! ఆయన ఈ గ్రంథాన్ని నీపై అవతరింపజేశాడు. అది సత్యాన్ని తీసుకువచ్చింది. మునుపు అవతరించిన గ్రంథాలను ధృవపరు స్తుంది. దీనికి పూర్వం ఆయన మానవులకు రుజుమార్గం చూపటానికి తౌరాతు, ఇంజీలు, గ్రంథాలను అవతరింపజేశాడు. (ప్రవక్త మూసా, ప్రవక్త ఏసుక్రీస్తులకు ఇవ్వబడిన గ్రంథాలు)”(దివ్యఖుర్ఆన్ 3:3)**

దివ్యఖుర్ఆన్ దేవుని తరఫున అవతరించిన చిట్టచివరి దివ్యగ్రంథం. అంతుమునుపు దేవుని అవతరణలన్నింటినీ అధిగమించిన గ్రంథం. ఇది మానవాళికి చిట్టచివరి, పరిపూర్ణమైన కారుణ్యం. గతంలో దేవుడు ప్రవక్తలను పంపించిన మాదిరిగానే, దివ్యఖుర్ఆన్ బోధనలను జీవితంలో ఆచరించడానికి సజీవ ఉదాహరణగా ప్రవక్త ముహమ్మద్ (ఆయనపై కారుణ్యం కురియుగాక)ను పంపించారు. ప్రవక్త ముహమ్మద్ మానవాళికి దేవుని తరఫున కారుణ్యమూర్తిగా వచ్చారు.

ఈ క్రింద ప్రవక్త ప్రవచనాలు కొన్ని ఇస్తున్నాం. ఇవి ప్రవక్త ముహమ్మద్ కారుణ్యమూర్తిగా చూపించే కొన్ని విషయాలు.

- దయాగుణం అనేది ఎందులో అయినా చేరిందంటే దాని అందాన్ని పెంచుతుంది. దేని నుంచయినా ఇది తొలగి పోయిందంటే దానిలో లోపం వస్తుంది.
- విశ్వాసుల్లో నడవడిక రీత్యా ఉత్తములైన వారే అందరిలోను ఉత్తములు.
- మానవుల పట్ల దయచూపని వారు దైవ కారుణ్యానికి అర్హులు కారు.
- అనాథల తల ప్రేమతో నిమరండి, ఆకలిగొన్నవారికి భోజనం పెట్టండి.
- సంపన్నత అనేది – సంపద, సామాగ్రి ద్వారా లభ్యంకాదు అసలు సంపన్నత హృదయ సంపన్నతే.

**ఓ ముహమ్మద్! మేము నిన్ను సమస్త మానవుల కోసం కారుణ్యంగా చేసిపంపాము (దివ్యఖుర్ఆన్ 21:07)**

- పొరుగువాడు ఆకలితో ఉండగా కడుపునిండా భుజించేవాడు ఉత్తమ ముస్లిము కాదు.
- కూలివాని చెమట ఆరక ముందే, అతని కూలి చెల్లించండి.

ప్రస్తుతకాలంలో, ఒక సమాజంగా మనకు ఇలాంటి అద్భుతమైన బోధనల అవసరం ఎంతైనా ఉంది.

## సృష్టి పట్ల కారుణ్యం

మానవుడు, అతనికి ఇవ్వబడిన శక్తిసామర్థ్యాల ఈ సృష్టి, నిజానికి ఒక కారుణ్యమే. మనం పొద్దుట నిద్రలేస్తాము, పనిలోకి వెళతాము, భోజనం చేస్తాము, ఆడుకుంటాము, నిద్రిస్తాము ఇవన్నీ కూడా మనం గమనిస్తే దేవునికి కృతజ్ఞులమై ఉండాలి.

**“ఇది ఆయన కారుణ్యమే, ఆయన మీ కొరకు రాత్రినీ, పగలునూ సృష్టించాడు, మీరు (రాత్రి సమయంలో) విశ్రాంతి పొందడానికి, (పగటి సమయంలో) మీ ప్రభువు అనుగ్రహాన్ని అన్వేషించడానికి. బహుశా మీరు కృతజ్ఞులవుతారేమో అని.” (దివ్యఖుర్ఆన్ 28: 73)**

మనిషికి దేవుని అనుగ్రహాల్లో అత్యుత్తమమైన వాటిలో ఒకటి మంచి జీవిత భాగస్వామి. ప్రశాంతజీవనానికి, ప్రేమాభిమానాలకు మూలమైన వరమిది. **“ఆయన సూచనలలో మరొకటి ఏమిటంటే, ఆయన మీ కొరకు భార్యలను మీ జాతిలో నుండే సృష్టించాడు. – మీరు వారి వద్ద శాంతిని పొందడానికి, మీ మధ్య ప్రేమనూ, కారుణ్యాన్నీ సృజించాడు. నిశ్చయంగా ఆలోచనాపరులకు ఇందులో ఎన్నో సూచనలున్నాయి.” (దివ్యఖుర్ఆన్ 30:21)**

మరో అనుగ్రహమేమంటే ఆయన మనలను పాపరహితులుగా సృష్టించాడు. మనిషి యుక్తవయసుకు చేరుకుని బుద్ధివివేకాలు పొందే వరకు తన పనులకు బాధ్యత వహించనవసరం లేదన్నాడు. క్రైస్తవం లోని “ మానవుడు జన్మత:పాపి” అనే భావనకు ఇది పూర్తిగా విరుద్ధం.

పాపాలను క్షమించడం అనేది దేవుని కారుణ్యానికి సంబంధించి మరో ఉదాహరణ. మనలో లోపాలున్నాయని, మనం పొరబాట్లు చేయవచ్చని దేవునికి తెలుసు. విశ్వాసులవల్ల కూడా పొరబాట్లు జరగవచ్చును, పాపాలు జరగవచ్చును అయితే మనం దేవుని కారుణ్యం పట్ల ఆశవదులుకోరాదు. దేవుని క్షమాభిక్ష మనకు లభించదని నిరాశ పడరాదు.

“మీ ఆత్మలకు అన్యాయం చేసుకున్న నా దాసులారా అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా అల్లాహ్ అన్ని పాపాలనూ క్షమిస్తాడు. ఆయన క్షమించేవాడు. కరుణించేవాడూను.” (దివ్యఖుర్ఆన్, 39:53)

అల్లాహ్ కారుణ్యం జంతువులపై కూడా వర్షిస్తుంది. వాటికి కూడా చూసే, వినే శక్తులున్నాయి. వాటికి కూడా పోషణ, సంతానం లభిస్తాయి. ఇంకా అనేక అనుగ్రహాలు వాటికి కూడా లభించాయి.